RNI REG.NO. TELTEL/2021/83468

# రిపబ్లిక్ హిందుస్థాన్

తెలుగు దినపత్రిక

గురువారం | 05.12.2024 | హైదరాబాద్ www.republichindustan.in







## నాకు, ధోనీకి మధ్య మాటల్లేవు: హర్భజన్

రిపబ్లిక్ హిందుస్థాన్ , న్యూ ఢిల్లీ : నాకు, ధోనీకి మధ్య మాటల్లేవు: హర్భజన్ టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ షాకింగ్ కామెంట్స్ చేశాడు. తనకు టీమిండియా మాజీ కెప్టెన్ ధోనీకి మాటల్లేవని.. తామిద్దరం స్నేహితులం కాదని తెలిపాడు. అతడితో మాట్లాడి పదేళ్లు దాటుతోందని చెప్పాడు. IPLలో 2018-20 మధ్య CSK తరపున ఆడినప్పుడు కూడా మైదానంలోనే అది కూడా పరిమితంగానే మాట్లాడుకున్నట్లు వెల్లడించాడు.

# బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు

- ఎంపి ప్రీతి పటేల్ మరియు ఇతర ఎంపీలు యుకె ప్రభుత్వంపై ఒత్తిడి







రిపబ్లిక్ హిందుస్థాన్ , హైదరాబాద్ / లండన్ : బంగ్లాదేశ్‌లోని హిందూ మైనారిటీలపై జరుగుతున్న దాడులపై బ్రిటన్ పార్లమెంట్‌లో ఆందోళన వ్యక్తమైంది. భారత సంతతికి చెందిన మాజీ హోం సెక్రటరీ ప్రీతి పటేల్ తో సహా బ్రిటిష్ ఎంపీలు ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ, బంగ్లాదేశ్‌లోని పరిస్థితిపై బ్రిటన్ ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటనను కోరారు.

పార్లమెంట్‌లో మాట్లాడుతూ, ప్రీతి పటేల్ బంగ్లాదేశ్‌లో జరుగుతున్న హింసను తీవ్రంగా ఖండించారు. బంగ్లాదేశ్ ప్రభుత్వం ఈ


3 లో



## కాంగ్రెస్‌వి వికృత ఉత్సవాలు: బండి సంజయ్

రిపబ్లిక్ హిందుస్థాన్ ,హైదరాబాద్ :

కాంగ్రెస్‌వి వికృత ఉత్సవాలు: బండి సంజయ్ తెలంగాణ : కాంగ్రెస్ పార్టీ దృష్టిలో.. పిల్లలకు పురుగుల అన్నం పెట్టడం విజయం.. వారి చావులు ఉత్సవం అని కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శించారు. 'యువతకు ఉద్యోగాలివ్వకపోవడం.. వారికి సంకెళ్లేయడం, రైతులకు ఉరి తాళ్లేయడం, ఆడబిడ్డలను ఆగం చేయడం, ఇళ్లు ఇస్తామని.. ఉన్న ఇళ్లు కూల్చడం, రుణమాఫీ మాట తప్పడం.. అప్పులకు నోటీసులివ్వడం, ఏడాది అరాచక పాలన.. ప్రజల చావులు, గోసలు కాంగ్రెస్ విజయమా? ఉత్సవమా? ఇవి విజయోత్సవాలు కావు.. వికృత ఉత్సవాలు' అని Xలో పోస్ట్ చేశారు.




## 35 కిలోమీటర్ల లోతులో సంభవించిన భూప్రకంపనలు

రిపబ్లిక్ హిందుస్థాన్ , హైదరాబాద్ : ,

35 కిలోమీటర్ల లోతులో సంభవించిన భూప్రకంపనలు తెలుగు రాష్ట్రాల ప్రజలను బుధవారం ఉదయం భూకంపం అతలాకుతులం చేసింది. అయితే ఇది భూమికి 5 నుంచి 40 కిలోమీటర్ల లోతులో రావడం వల్లే భూ ప్రకంపనలు తక్కువగా ఉన్నాయని శాస్త్రవేత్తలు వెల్లడించారు. ఇదే భూకంపం.. భూమికి 10 కిలోమీటర్ల లోతులోనే వచ్చి ఉంటే.. దీని ప్రభావం చాలా ఎక్కువగా ఉండేదని అన్నారు. 35 కిలోమీటర్ల లోతులో రావడం వల్ల భూమి ఉపరితలంపైకి స్వల్ప ప్రకంపనలు మాత్రమే వచ్చాయని, అందుకే పెద్ద నష్టాలు జరగలేదన్నారు.

## స్వర్ణ దేవాలయంలో కాల్పులు.. తృటిలో తప్పించుకున్న మాజీ సీఎం

పంజాబ్ మాజీ ఉప ముఖ్యమంత్రి, శిరోమణి అకాలీదళ్ నేత సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌పై తుపాకీతో దాడి జరిగింది. అయితే, దాడి నుంచి ఆయన తృటిలో తప్పించుకున్నాడు. అమృత్‌సర్‌లోని గోల్డెన్ టెంపుల్ వెలుపల ఈ ఘటన జరిగింది. స్వర్ణ దేవాలయం ప్రవేశ ద్వారం వద్ద మతపరమైన శిక్షలో భాగంగా సెంట్రీగా కాపలాకాస్తున్న శిరోమణి అకాలీదళ్ నేత సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌పై ఓ వ్యక్తి అకస్మాత్తుగా తుపాకీతో కాల్పులు జరిపాడు. అయితే, అక్కడున్న వ్యక్తులు తుపాకీ బయటకు తీసి సమయంలో అలెర్ట్ కావడంతో సుఖ్‌బీర్ సింగ్ బాదల్ తప్పించుకున్నారు. కాల్పులకు ప్రయత్నించినా వ్యక్తిని అక్కడి సెక్యూరిటీ వారు పట్టుకున్నారు. ఈ ఘటన జరిగినప్పుడు అక్కడ చాలా మంది ఉన్నారు. కాల్పులు జరిపిన వ్యక్తిని పోలీసులు గుర్తించారు. కాల్పులు జరిపిన వ్యక్తి పేరు నారాయణ్ సింగ్ చౌదా. అతను దాల్ ఖల్సా యొ పనివాడు అని చెబుతారు. సుఖ్‌బీర్‌పై దాడి చేసేందుకు అతను తన ప్యాంట్‌లోని పిస్టల్‌ను బయటకు తీయడానికి ప్రయత్నించినప్పుడు, ఒక వ్యక్తి అతనిపై దాడి చేసి పట్టుకున్నాడు. బాదల్‌పై దాడి జరిగినప్పుడు మీడియా ప్రతినిధులు కూడా అక్కడే ఉన్నారు. ఈ దాడి తర్వాత




ఇప్పుడు గోల్డెన్ టెంపుల్ భద్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ దాడిలో సుఖ్‌బీర్ సింగ్ బాదల్ తృటిలో తప్పించుకున్నాడు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## మంత్రి కోమటిరెడ్డిపై బీజేపీ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు



రిపబ్లిక్ హిందుస్థాన్ , హైదరాబాద్ : మంత్రి కోమటిరెడ్డిపై ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మధ్యాహ్నం మద్యం తాగి మతిస్థిమితం లేకుండా మాట్లాడుతాడని దుయ్యబట్టారు. మధ్యాహ్నం తాగి పడుకునే కోమటిరెడ్డికి మంత్రి పదవి ఎలా ఇచ్చారని మండిపడ్డారు. నల్లగొండలో మీరు.. నిజామాబాద్‌లో నేను పదవులకు రాజీనామా చేసి మళ్లీ పోటీ చేద్దాం.. ఎవరో గెలుస్తారో చూద్దామని సవాల్ విసిరారు.

# మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్

రిపబ్లిక్ హిందుస్థాన్ , హైదరాబాద్:డిసెంబర్ 04 ; మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎంపికపై కొనసాగుతున్న సస్పెన్స్ ఎట్టకేలకు వీడిపో యింది. ముఖ్యమంత్రిగా బీజేపీ సీనియర్ నేత, మాజీ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ను ఆ పార్టీ ఎంపిక చేసింది. ఈమేరకు బుధవారం జరిగిన పార్టీ కోర్ కమిటీ మీటింగ్ లో దేవేంద్ర ఫడ్నవీస్ ను ఎన్నుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. దీనిపై ఈరోజు సాయంత్రా నికి అధికారిక ప్రకటన వెలువడనున్నట్లు సమా చారం. దీంతో అసెంబ్లీ ఫలితాలు వెలువడిన నాటి నుంచి కొనసాగుతున్న సస్పెన్స్ వీడింది. గురువారం ముంబైలోని ఆజాద్ మైదాన్ లో ఫడ్నవీస్ మహారాష్ట్ర ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

డిప్యూటీ సీఎంలుగా ఏక్ నాథ్ షిండే, అజిత్ పవార్ లు కూడా ప్రమాణస్వీకారం చేస్తారని తెలుస్తోంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, శివసేన (షిండే), ఎన్సీపీ (అజిత్) పార్టీలు మహాయుతి కూటమిగా కలిసి పోటీ చేసిన విషయం తెలిసిందే. కూటమికి మొత్తం 233 సీట్లు దక్కగా..

అందులో బీజేపీ సింగిల్ గానే 132 సీట్లు గెలుచు కుంది. దీంతో మరోసారి సీఎం పదవిని చేపట్టాలని



ఏక్ నాథ్ షిండే భావించ గా.. కూటమిలో అత్యధిక సీట్లు గెల్చుకున్న తమకే సీఎం సీటు దక్కాలని బీజేపీ పట్టుబట్టింది.

సీఎం సీటును ఈసారి వదులుకోబోమని, దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడతారని ఆ పార్టీ నేతలు ప్రకటనలు చేశారు. ఈ విషయంపై కూటమిలో పలు భేదాభిప్రా యాలు వ్యక్తమయ్యాయి. దీంతో ప్రభుత్వ ఏర్పాటు ఆలస్యమవుతూ వచ్చింది. ఎట్టకేలకు సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్ బాధ్యతలు చేపట్టేందుకు కూటమి పార్టీల మధ్య అంగీకారం కుదిరినట్లు సమాచారం.



## నేడు టీచర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

రిపబ్లిక్ హిందుస్థాన్ , హైదరాబాద్ ; నేడు టీచర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఆంధ్రప్రదేశ్ : రేపు (గురువారం) ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక జరగనుంది. ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో 16,737 మంది టీచర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఆరు జిల్లాల పరిధిలో 116 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉ.8 నుంచి సా.4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఈ నెల 9న కాకినాడ జేఎన్టీయూలో కౌంటింగ్ చేపట్టనున్నారు.

## పెద్దపల్లి జిల్లాపై సీఎం రేవంత్ వరాల జల్లు



**రిపబ్లిక్ హిందుస్థాన్ , పెద్దపల్లి :** జిల్లాపై సీఎం రేవంత్ వరాల జల్లు సీఎం రేవంత్‌రెడ్డి పెద్దపల్లి జిల్లాపై వరాల జల్లు కురిపించారు. పెద్దపల్లికి రూరల్ పోలీసు స్టేషన్, మహిళా పోలీసు స్టేషన్, ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌ను మంజూరు చేశారు. అలాగే ఎలిగేడు మండల కేంద్రంలో PS, వ్యవసాయ మార్కెట్, పద్దపల్లి ప్రభుత్వాసుపత్రిని 100 పడకలకు పెంపు, మంథనిలో 50 పడకల ప్రభుత్వాసుపత్రి నిర్మాణానికి ఉత్తర్వులు ఇచ్చారు. గుంజపడుగులో PHC ఏర్పాటు, పెద్దపల్లికి 4 వరుసల బైపాస్‌రోడ్ మంజూరు చేశారు.

## జిన్నింగ్ మిల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**రిపబ్లిక్ హిందుస్థాస్ , ఆదిలాబాద్ :** గుడిహత్నూర్ మండలం లోని జిన్నింగ్ మిల్ ను బుధవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా ఆకస్మికంగా తనిఖీ చేసి కోనుగోలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి పత్తి తేమ






శాతం, ఆన్ లైన్ లో డేటా నమోదు, మాయిచ్చర్ డిస్ప్లే అవుతున్న వాటిని పరిశీలించి , రైతులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, 8 శాతం తేమ ఉన్న పత్తి క్వింటాలుకు రూ.7,521 మద్దతు ధరపై కొనుగోలు చేస్తుందన్నారు.

అనంతరం గుడిహత్నూర్ ఎంపిడిఓ కార్యాలయంలో జిల్లా పాలనాధికారి రాజర్షి షా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ను ఎంట్రీ చేస్తున్న తీరును పరిశీలించి తప్పులు లేకుండా అన్ని కాలమ్స్ ఎంట్రీ చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ కవిత రెడ్డి, ఎంపిడిఓ, ఎం ఈ ఓ , తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రజా ఉత్సవాల కార్యక్రమంలో మహిళలను భాగస్వామ్యం చేయాలి.

**రిపబ్లిక్ హిందుస్థాన్ , బోథ్ :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పరిపాలన పూర్తిచేసుకుని ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా. రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు సెర్ప్ ద్వారా అమలు చేస్తున్నా ఇందిరా మహిళా శక్తి పథకాలను గురువారం ప్రత్యేక స్వయం సహాయక గ్రామ సంఘాల తో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి మహిళా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించాలి సమావేశాలను సమావేశాలను మాట్లాడిన ఎజెండా



అంశాలకు సంబంధించిన మినిట్స్ ని డాక్యుమెంట్ రూపంలో ఫైల్ తయారుచేసి ప్రభుత్వానికి అందించాలి. పిడి డిఆర్డిఓ జి సాయన్న. తెలంగాణలో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డిసెంబరు ఒకటి నుంచి తొమ్మిది వరకు ప్రజాపాలన ప్రజా ఉత్సవాలు భాగంగా. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం స్వయం సహాయక సంఘాల అభివృద్ధి కోసం చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించడం కోసం గురువారం అన్ని మండలాలలో స్వయం సహాయక గ్రామ సంఘాలలో మహిళా సంఘాలతో ప్రత్యక్ష సమావేశాలు ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళ అభివృద్ధి కోసం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలు అమలులో భాగంగా ఇప్పటివరకు మహిళలకు అందించిన ప్రభుత్వ పథకాలు గురించి ఏజెంట్ అంశాలు పెట్టుకొని చర్చించిన అంశాలను ఒక డాక్యుమెంటరీ రూపంలో




తయారు చేసి ప్రభుత్వానికి పంపించాలని అన్నారు. ఈ సందర్భంగా పిడి డిఆర్డిఓ మాట్లాడుతూ గురువారం అన్ని మండలాలలోనీ గ్రామ సంఘాలలో మహిళా సంఘాలతో సమావేశాలు నిర్వహించాలని జిల్లా కేంద్రం నుంచి అన్ని మండలాల ఏ పిఎం సీసీలకు గూగుల్ మీకు ద్వారా సెల్ కాన్ఫరెన్స్ నిర్వహించి ఆదేశించారు. ఇంద్ర మహిళా శక్తి కార్యక్రమంలో మహిళలను ఆర్థికంగా బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 15 పథకాల పైన అవగాహన కల్పించాలని అన్నారు.

ముఖ్యంగా

**1 మైక్రో ఎంటర్ప్రైజ్ , 2మిల్క్అనిమల్స్ , 3పౌల్ట్రీ యాడ్ , 4 పౌల్ట్రీ మదర్ యూనిట్5 5 మహిళా క్యాంటీన్ , 6 మిల్క్ పార్లర్ , 7మ్యారేజ్ ఈవెంట్, 8 మొబైల్ క్యాంటీన్ , 9 స్టిచ్చింగ్ సెంటర్స్, 10 కొత్త సంఘాలు ఫార్మేషన్ ఫార్మేషన్ , 11 మిల్క్ పార్లర్**

12 మొబైల్ క్యాంటీన్ 13 మహిళలకు వడ్డీ లేని రుణాలు రుణబీమా ప్రమాద బీమా పథకాల పైన మహిళలకు ఆర్థికంగా బలోపేతకు మోసం ఇప్పటివరకు అందించిన పథకాల పైన అవగాహన కల్పించాలని కోరారు. ఈ గూగుల్ మీట్ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ ఏపీడి బిట్ల గంగన్న డిపిఎమ్స్ సుగంధ హేమలత ఈ శోభారాణి బి శోభారాణి శేష రావు నరేందర్ 18 మండలాల ఏపీఎంలు సీసీలు డిఆర్డిఏ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

### మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

**రిపబ్లిక్ హిందుస్థాస్, బోథ్ :**
బోథ్ పట్టణ కేంద్రం కి చెందిన మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బోథ్ పట్టణ వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది అని మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మాసం అనిల్ కుమార్ తెలిపారు అనంతరం సొసైటీ అధ్యక్షుడు మాసం అనిల్ కుమార్ మాట్లాడుతూ బోథ్ లో చలి తీవ్రత ఎక్కువ ఉంటుంది అని చలి కి యువకులే తట్టుకోలేక పోతున్నారు వృద్ధులకు చాలా కష్టం అవుతుంది చలి నుండి తాత్కాలికంగా రక్షణ కొరకు మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మా అమ్మ మాసం లక్ష్మీ మరియు మాసం కిరణ్ జ్ఞాపకార్థం ఈ దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది అని మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ తరుపున ఇప్పటి వరకి చాలా సేవ కార్యక్రమాలు చేశాం అని అలాగే మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ కార్యాలయం కూడా అందుబాటులో తెచ్చాం ఇప్పటికీ కార్యాలయం కి బోథ్ మరియు చుట్టూ పక్కల ప్రజలు వచ్చి తమకి కావలసిన సేవలు వినియోగించుకుంటున్నారు అని తెలిపారు అలాగే భవిష్యత్తు లో మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ తరుపున మరిన్ని సేవ కార్యక్రమం లు నిర్వహిస్తాం అని తెలిపారు ఈ కార్యక్రమం లో బోథ్ మండల ఫోటో గ్రాఫర్ సంఘం అధ్యక్షుడు కడేర్లగుల గణేష్, మాజీ వార్డ్ సభ్యులు ఎనుగంటి రవి అపర్ణ,భవన కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కరిపె శ్రీనివాస్ కాలనీ వాసులు రాజేశ్వర్,బక్కన,భుమన్న మరియు సొసైటీ సభ్యులు అన్వేష్,ప్రవీణ్, అమెర్ తదితరులు పాల్గొన్నారు

**వివేకానంద యూత్ అధ్వర్యంలో కౌఠ (బి) లో పంపిణీ.**
మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ బోథ్(మాసం అనిల్) వారి సౌజన్యంతో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఈరోజు కౌట(బి) గ్రామంలో మహారాష్ట్ర నుంచి వచ్చిన దినసరి కూలీలకు మరియు గ్రామంలోని వృద్ధులకు దుప్పట్లను వి డి సి చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి గారు పంపిణీ చేశారు కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి పనికీ ఓ రేటు.. లేదంటే లేటు.. !

**రిపబ్లిక్ హిందుస్థాస్, పల్నాడు జిల్లా ప్రతినిధి :** ప్రభుత్వం ఏది ఉన్నా మా తీరు మాత్రం మారదు. మీకు పని కావాలంటే మాకు పైసలు ఇవ్వాల్సిందే.. ఇవ్వకపోతే మీ ఫైల్ అసలు కదలదు. ప్రతి పనికీ ఓ రేటు.. రేటు



లేదంటే లేటు.. చేస్తారు.

పల్నాడు జిల్లా గురుజల నియోజకవర్గం పిడుగురాళ్ల లో ప్రభుత్వం ఏది ఉన్నా మా తీరు మాత్రం మారదు. మీకు పని కావాలంటే మాకు పైసలు ఇవ్వాల్సిందే.. ఇవ్వకపోతే మీ ఫైల్ అసలు కదలదు. ఇది గురజాల నియోజకవర్గం లో పిడుగురాళ్ల తహసీల్దార్ కార్యాలయం లో అధికారుల తీరు. అందిన కాడికి దోచుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించిప్రజలు, రైతుల సమస్యలు పరిష్కరించి తప్పుడు దారుల్లో నడుస్తున్న అధికారులను చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పిడుగురాళ్ల తహశీల్దార్ కార్యాలయాలు అవినీతికి అడ్డాగా మారిపోయాయి. పిడుగురాళ్ల తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బంది వసూళ్ల పర్వం సాగుతోంది. అక్కడ పని జరగాలంటే పైసల్ ముట్టాల్సిందే. ప్రతి పనికి ఓ రేటు ఫిక్స్ చేసి మరి వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆఫీసులో ముఖ్య అధికారి ఆదేశాలతోనే సిబ్బంది తమ దందా నిర్వహిస్తున్నారని పలువురు బాహాటంగానే ఆరోపిస్తున్నారు. రైతులు, ప్రజలు యొక్క పనిమీద తహశీల్దార్ ఆఫీస్ కు రావాలంటేనే జంకే పరిస్థితి నెలకొంది. ల్యాండ్ కన్వెన్షన్ లో ప్రభుత్వానికి చెల్లించే ఫ్లీజ్ కంటే మూడింతలు ఎక్కువగా వసూలు చేస్తున్నారు. డబ్బులు ఇవ్వకుంటే అనేక కొర్రీలు పెట్టి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు దృష్టి సారించి కార్యాలయం సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని పిడుగురాళ్ల ప్రజలు కోరుతున్నారు. పిడుగురాళ్ల తహశీల్దార్ కార్యాలయంలో మ్యుటేషన్, భూమి ఆన్ లైన్, పాస్ పుస్తకాల మంజూరు, వ్యవసాయ బోర్లకు అనుమతి, ఇలా ప్రతి పనికి రేట్లు ఫిక్స్ చేసి వసూలు చేస్తున్నారు. ఇక్కడి సిబ్బందిని సంతృప్తి పరిస్తేనే ఫైలు సజావుగా కదులుతుందని చెబుతున్నారు. ఆఫీసులో ముఖ్య అధికారి ఆదేశాలతోనే లంచాల కథ కొనసాగుతోందని సమాచారం. గత కొంతకాలం నుంచి సామాన్యులు, రైతులు తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లాలంటే జంకుతున్నారు. దళారులను, పైరవీ కారులను కలిశాకే తహశీల్దార్ కార్యాలయంలోకి అడుగు పెట్టాల్సిన పరిస్థితులున్నాయి. ప్రతి పని కో రేటు నిర్ణయించి దళారులు చెప్పిన విధంగానే ముట్ట చెబితే పనులు సాఫీగా జరుగుతున్నాయి. లేదంటే రోజుల తరబడి కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిందే. ఏ పని కావాలన్నా పైరవీకారులుకు చెప్పాలి. కిందిస్థాయి సిబ్బందితో పాటు ఆఫీస్ కు సంబంధం లేని ప్రైవేట్ వ్యక్తులు రైతులకు మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్నారు. ఇలా మధ్యవర్తులను ప్రోత్సహిస్తూ వారి ద్వారా వచ్చే రైతుల రిజిస్ట్రేషన్లకు అధిక మొత్తంలో వసూలు చేస్తూ పనులు పూర్తి చేస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి.

### ఆయన ఆదేశాలతోనే వసూళ్లు...!

తహశీల్దార్ కార్యాలయ ముఖ్య అధికారి ప్రతి పనికి రేటు కట్టి యథేచ్ఛగా మామూళ్ల పర్వం కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. చివరకు జనన, మరణ ధ్రువీకరణ పత్రాలకు లంచం తీసుకుంటున్నారనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. స్లాట్ బుక్ చేసుకుని రిజిస్ట్రేషన్ కు వచ్చిన రైతు నుంచి కార్యాలయంలో డబ్బులు వసూలు చేసేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని అధికారులు నియమించారు. సదర్ సిబ్బంది రిజిస్ట్రేషన్ కు వచ్చిన రైతుల నుంచి పెద్ద మొత్తంలో డాక్యుమెంట్ వారీగా




వసూలు చేస్తున్నారు. వారసత్వంగా వచ్చిన భూమిని రిజిస్ట్రేషన్ చేసే విషయంలో అధికారులు ఎక్కడ విలువను బట్టి పెద్ద మొత్తంలో మాట్లాడుకుని వసూలు చేస్తున్నారు. ల్యాండ్ కన్వెన్షన్ లో ప్రభుత్వానికి చెల్లించే ఫీజు తక్కువ ఉంటే అధికారులు ల్యాండ్ కన్వెన్షన్ చేసుకున్న వ్యక్తుల నుంచి భారీగా వసూలు చేస్తున్నారు. డబ్బులు ఇవ్వకుంటే అనేక రకాలుగా రైతులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

### జనాలతో దురుసు ప్రవర్తన..!

ప్రతిరోజు నియోజకవర్గంలోని ఆయా మండలాల గ్రామాల ప్రజలు వివిధ పనుల నిమిత్తం తహశీల్దార్ కార్యాలయానికి వస్తుంటారు. ప్రజలు భూ సంబంధిత, పలు సర్టిఫికెట్ల జారీ తదితర విషయాల గురించి కార్యాలయం సిబ్బందిని అడిగితే చెప్పకపోగా దురుసుగా ప్రవర్తిస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదేమిటని సిబ్బందిని నిలదీస్తే మీ దిక్కున చోట చెప్పుకోమని తెగేసి చెబుతున్నారని పలుగ్రామాల ప్రజలు వాపోతున్నారు. కార్యాలయం సిబ్బంది పనితీరుపై మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే కార్యాలయం అధికారులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమయపాలన పాటించని, దురుసుగా ప్రవర్తిస్తున్న కార్యాలయ సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

మొదటి పేజీ తరువాయి భాగం

# బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు

విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. హింసను ఆపి, మత స్వేచ్ఛను కాపాడేందుకు బలమైన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.
లేబర్ పార్టీకి చెందిన ఎంపీ బారీ గార్డినర్ కూడా పటేల్ అభిప్రాయాన్ని బలపరిచారు. బంగ్లాదేశ్‌లోని హిందువులపై జరుగుతున్న దాడులు మానవ హక్కుల ఉల్లంఘన అని ఆయన అన్నారు. బ్రిటన్ ప్రభుత్వం ఈ విషయంలో అంతర్జాతీయ సమాజంతో కలిసి పని చేసి, బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని బాధ్యత వహించేలా చూడాలని ఆయన కోరారు.
ముఖ్య

**అంశాలు:**

★ బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై దాడులు: బ్రిటన్ పార్లమెంట్‌లో చర్చకు కారణం.
★ ప్రీతి పటేల్: భారత సంతతికి చెందిన మాజీ హోం సెక్రటరీ,











పార్లమెంట్‌లో ఈ అంశాన్ని లేవనెత్తారు.
★ బ్రిటన్ ప్రభుత్వం: బంగ్లాదేశ్‌లోని పరిస్థితిపై స్పష్టమైన ప్రకటన ఇవ్వాలని డిమాండ్.
★ మానవ హక్కుల ఉల్లంఘన: హిందువులపై జరుగుతున్న దాడులను మానవ హక్కుల ఉల్లంఘనగా పరిగణించారు.
★ అంతర్జాతీయ సమాజం: బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని బాధ్యత వహించేలా చూడాలని కోరుతున్నారు.
దీని అర్థం: బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై జరుగుతున్న దాడులు అంతర్జాతీయ స్థాయిలో ఆందోళన కలిగిస్తున్నాయి. బ్రిటన్‌తో సహా అనేక దేశాలు బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని కోరుతున్నాయి.




Printed , Published , Edited and Owned by Rathod Raju , Printed at Jai Bhavani Printing Press (Individual EDITOR And owner of printing press ) , H.No. 2-42 , Village : Jamidi Mdl . Ichoda Dist . Adilabad . , State : Telangana , Pin code - 504 307 ( T.S. ) , RNI Reg.: TELTEL/2021/83468 EDITOR : RATHOD RAJU , Contact Numbers : 9908940762 , 8985614333 . Email : rhdaily.in@gmail.com .web : www.republichindustan.com